ENADU

10 AUG 2020

## ఏవరు ఏమన్నారు

వీఐపీలకు నిబంధనలు అక్కర్లేదా?



'కొవిడ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వీఐపీలను ఏమనాలో మాకర్థం కావడం లేదు' అని చాలా మంది ఫిర్యాదు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కొవిడ్-19 నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిందే.

– కిరణ్ బేడీ, లెఫ్టినెంట్ గవర్నర్, పుదుచ్చేరి

**యానాం:** పుదుచ్చేరి పరిధిలోని కారైకాల్, యానాం, మాహేలలో కరోనా పరీక్ష యంత్రాల కొనుగోలుకు లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ ఆదివారం అనుమతి మంజూరుచేస్తూ ఆదేశాలు జారీచేశారు. మార్చి నుంచి కరోనా కేసులు నమోదవుతుండగా యానాంలో కేసుల సంఖ్య ప్రస్తుతం 350 దాటింది. కొన్ని చోట్ల లక్షణాలు ఉన్నవారి నమూనాలను సేకరించి సరిహద్దు జిల్లా కేంద్రాలకు పంపుతున్నారు. ఫలితాలకు కనీసం 5-7 రోజులు పడుతోంది.

**యానాం:** కరోనా వ్యాప్తి నేపథ్యంలో యానాంలో ఆదివారం లాక్‌డౌన్ నిర్వహించారు. ఎస్పీ ఆర్. భక్తవత్సలన్, సీఐ జి. శివగణేష్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**యానాం:** యానాంలో ఆదివారం ఒక్కరోజే 44 పాజిటివ్ కేసులు నమోదైనట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

ANDHRA JYOTHI

10 AUG 2020

## యానాంలో లాక్‌డౌన్: మూతపడ్డ షాపులు



యానాంలో నిర్మానుష్యంగా ఉన్న ఓ వీధి

యానాం, ఆగస్టు 9: యానాంలో ఆదివారం లాక్‌డౌన్ విజయవంతమైంది. మెడికల్ షాపులు మినహా మిగిలినవన్నీ మూతపడ్డాయి. యానాం ముఖద్వారం చెక్‌పోస్టు వద్ద రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. పరిస్థితిని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీ భక్తవత్సలన్, సీఐ గూటం శివగణేష్ పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై తిరిగిన వాహనాదారుల నుంచి అధికారులు అపరాధ రుసుము వసూలు చేశారు. సోమ,మంగళవారాల్లో లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు.కాగా యానాంలో ఆదివారం 40మందికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణయింది. దీంతో కేసుల సంఖ్య 409కి చేరింది. 206 కేసులు యాక్టివ్‌లో ఉన్నాయి. పుదుచ్చేరిలోని పలు కొవిడ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి మల్లాడి కృష్ణారావు పరామర్శించారు. వైద్య సేవలపై ఆరా తీశారు.

SAKSHI

10 AUG 2020

## టెస్టింగ్ మెషీన్ కొనుగోలుకు ఆమోదం

యానాం: యానాంలో కోవిడ్–19 శాంపిల్ పరీక్షలు నిర్వహించి త్వరితగతిన ఫలితాలు వెల్లడించేలా ట్రూనాట్ కరోనా టెస్టింగ్ మెషీన్ కొనుగోలుకు ఎల్జీ కిరణ్‌బేడీ ఆదివారం ఆమోదించారు. దీంతో పుదుచ్చేరికి వెలుపల ఉన్న యానాం, కారైకల్, మాహే రీజియన్లకు మొత్తం మూడు టెస్టింగ్ మెషీన్లను కొనుగోలు చేయనున్నారు. గత కొన్ని నెలలుగా యానాం వాసులు టెస్టింగ్ మెషీన్ కొనుగోలు చేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే.

## 44 పాజిటివ్ కేసులు నిర్ధారణ

యానాం: యానాంలో రోజురోజుకు కరోనా వ్యాప్తి ఉధృతమవుతోంది. ఆదివారం కొత్తగా 44 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో పాజిటివ్ కేసుల సంఖ్య మొత్తం 398కు చేరుకుంది. కొత్తగా నమోదైన ప్రాంతాలు బళ్లావారి వీధి–1, కొత్తపేట–2, బెజవాడగార్డెన్–1, పీడబ్ల్యూడీ క్వార్టర్స్–1, విష్ణాలయం వీధి–4, బుస్సీవీధి–1, కుమ్మర్ల సందు–1, అంబేడ్కర్‌నగర్–1, కనకాలపేట–3, శాలికోట–2, ఓల్డ్‌రాజీవ్‌నగర్–1, పెదపూడివీధి–1, రమాబాయినగర్–2, మెట్టకూరు–4, న్యూరాజీవ్‌నగర్–1, ఎస్‌బీఐ వీధి–4, కేవీఆర్‌నగర్–4, ఫ్లడ్ బ్యాంక్ రోడ్డు–1, ఏపీఎస్పీకాలనీ–1, వెంకట్‌నగర్–3, ద్రాక్షారామ రోడ్డు–1, పరంపేట–1, సావిత్రినగర్–1, జిక్రియనగర్–1, గోపాల్‌నగర్–1 నమోదయ్యాయని ఆర్‌ఏవో శివరాజ్‌మీనా ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాలను కంటైన్‌మెంట్‌జోన్లుగా ప్రకటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## యానాంలో తొలిరోజు కర్ఫ్యూ విజయవంతం

యానాం: నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగా పెరుగుతున్న కరోనా కేసుల నేపథ్యంలో ప్రభుత్వం మూడు రోజుల పాటు 9, 10, 11 తేదీల్లో సంపూర్ణ కర్ఫ్యూ విధించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కర్ఫ్యూకు అందరూ సహకరించాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మొదటి రోజు ఆదివారం కర్ఫ్యూ విజయవంతం అయిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో మెడికల్ షాపులు, పాలకేంద్రాలు మినహా మిగిలిన వాణిజ్య కేంద్రాలును స్వచ్ఛందంగా మూసివేశారు. పాతబస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నుంచి పోలీసులు ముఖ్యమైన వాహనాలు తప్ప వేటినీ అనుమతించలేదు. యానాం ఎస్పీ భక్తవత్సలం, సీఐ గూటం శివగణేష్, ఎస్సైలు రాము, కట్టా సుబ్బరాజు, బడుగు కనకారావు, ఆల్ఫాన్స్‌రాజు కర్ఫ్యూ పరిస్థితిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

VAARTHA 10 AUG 2020 VAARTHA

# యానాంలో సంపూర్ణ లాక్‌డౌన్...నిర్మానుష్యంగా మారిన వీధులు...

## మంగళవారం వరకూ పూర్తి లాక్‌డౌన్ అమలు



యానాం, ఆగస్టు9, ప్రభాతవార్త:

కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ఆదివారం పూర్తి లాక్‌డౌన్ కర్ఫ్యూను అమలు చేశారు. కరోనా పాజిటీవ్ కేసులు యానాం ప్రాంతంలో రోజురోజుకు అధిగమవుతుండటంతో ఆదివారం నుంచి మూడురోజుల పాటు లాక్‌డౌన్‌ను ప్రభుత్వం అమలుచేస్తోంది. ఈ లాక్‌డౌన్ కర్ఫ్యూ మంగళవారం వరకు కొనసాగనుంది. కర్ఫ్యూ నేపథ్యంలో అత్యవసరాలు మినహా అన్ని వ్యాపార సంస్థలు, దుఖానాలను వ్యాపారులు స్వచ్ఛందగా మూసివేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు కూడా మూతపడ్డాయి. లాక్‌డౌన్‌కు వర్తకులు, ప్రజలు పూర్తిగా సహకరించడంతో లాక్‌డౌన్ సంపూర్ణంగా జరిగింది. దీంతో యానాం ప్రాంతంలోని ప్రధాన కూడళ్లు, రోడ్లు, ఆయా వీధులు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి.అలాగే జిల్లాలో కూడా ఆదివారం లాక్‌డౌన్, కర్ఫ్యూను అమలు చేయడంతో నిత్యం రద్దీగా ఉండే యానాం బైపాస్‌రోడ్, నాలుగురోడ్ల కూడలిగా ఉన్న సుంకరపాలెం సెంటర్‌లు కూడా జనసంచారం లేక వెలవెలబోయాయి. యానాం ఎస్పీ ఆధ్యర్యంలో పోలీసులు లాక్‌డౌన్, కర్ఫ్యూ పరిస్థితిని పర్యవేక్షించారు.యానాంలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 403కు చేరింది.యానాంలోని కేసులు నమోదైనఆయా ప్రాంతాలను కంటోన్మెంట్ జోన్‌లుగా ప్రకటించి అవసరమైన చర్యలు చేపట్టారు.కరోనా వ్యాప్తిని నివారించేందుకు గాను పుదుచ్చేరి ప్రభుత్వం ప్రతీ ఆదివారంపూర్తి లాక్‌డౌన్‌ను అమలు చేస్తోంది. అయితే కేసులు ఎక్కువ అవుతుండటంతో మూడురోజుల పాటు లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నట్టు ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. లాక్‌డౌన్‌కు ప్రజలు అందరూ సహకరించి కరోనా నియంత్రణకు తోడ్పాటును అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లాక్‌డౌన్ నిబంధనలను పాటించాలని, ప్రతీ ఒక క్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిపాలనాధికారి కోరారు.

# యానాంలో 44 పాజిటీవ్ కేసులు

యానాం, ఆగస్టు9, ప్రభాతవార్త:

యానాంలో కరోనా పాజిటీవ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. దాదాపుగా యానాంలోని అన్ని ప్రాంతాలలో పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి. తాజాగా ఆదివారం 44 పాజిటీవ్ కేసులు నమోదు అయినట్టు యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. వీటిలో బల్లావారివీధి1, కొత్తపేట2, బెజవాడగార్డెన్స్1, పిడబ్ల్యూడీ క్వార్టర్స్1, విష్ణాలయంవీధి4, బుస్సీవీధి1, కుమ్మర్లసందు1, అంబేడ్కర్‌నగర్1, కనకాల పేట3, శాలికోట2, ఓల్డ్‌రాజీవ్‌నగర్1, పెదపూడివీధి1, రమాబాయినగర్2, ఫ్లడ్ మెట్టకూరు4, న్యూరాజీవ్‌నగర్1, ఎస్‌బివీధి4, కె.వి.ఆర్‌నగర్4, బ్యాంక్‌రోడ్1, ఏపీఎస్పీకాలనీ1, వెంకటేనగర్3, ద్రాక్షారామరోడ్1, పరంపేట1, సావిత్రినగర్1, జిక్రియనగర్1, గోపాల్‌నగర్1 ఉన్నాయి. గత కొన్నిరోజులుగా పాజిటీవ్ కేసులు అనూహ్యంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే మొత్తం పాజిటీవ్ కేసులు సంఖ్య 403కు చేరింది. కేసులు పెరుగుతుండటంతో నియంత్రణకు గాను ప్రభుత్వం 3 రోజులు పూర్తి లాక్‌డౌన్‌ను యానాంలో ఆదివారం నుంచిఅమలు చేస్తుంది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మరన్ని ఐసోలేషన్‌వార్డులు ఏర్పాటు కోసం చర్యలు చేపట్టారు.